# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 31, అక్టోబర్, 2022 | 16 పేజీలు


## పంథిని సమీపంలో రోడ్డు ప్రమాదం



కాన్వాయ్ ఆపి ఎర్రబెల్లి సహాయక చర్యలు

16లో..

# కార్తీకం కష్టాలు



16 లో..

**పెరిగిన కూరగాయల వినియోగం**

**తగ్గిన పంట దిగుబడి**

**కూరగాయ ధరలపై తీవ్ర ప్రభావం**

పరకాల- ప్రభాతవార్త:
కార్తీక మాసం ఎంతో పవిత్రం. అయ్యప్ప మాల దారణలతో పాటు సాధారణ ప్రజలు చాలావరకూ ఈ నెలలో మాంసాహారం ముట్టరు. ఎంత భక్తి శ్రద్ధలతో కార్తీక మాస పూజలు, అర్చనలు, నిర్వహిస్తారు. సోమవారం శివాలయాలకు భక్తులు పోటెత్తుతారు. ఈ క్రమంలో కూరగాయల వాడకం రెట్టింపవుతోంది. దీంతో వీటి ధరలు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇది ప్రతి ఏటా కార్తీక మాస సీజన్‌లో ఎదురయ్యే అనుభవమే. ఈ క్రమంలో గత రెండు నెలలుగా భారీ వర్షాలకు కూరగాయల పంట దిగుబడి తగ్గిపోయింది.

## అడ్డూ అదుపులేని ఎక్సైజ్
# వసూళ్ళ దందా?

- ఏజెన్సీలో ఏరులై పారుతున్న గుడుంబా అమ్మకాలు
- తాడ్వాయి మండలంలో అధికమైన అమ్మకాల జోరు
- మూడు పువ్వులు .. ఆరు కాయలుగా గుడుంబా వ్యాపారం
- ఎక్సైజ్ శాఖ అండదండలతోనే గుడుంబా అమ్మకాలని ఆరోపణలు
- గుడుంబా తాగిన వాళ్ళంతా అనారోగ్యంతో ఆసుపత్రుల పాలు

వివరాలు 2 లో..



తాడ్వాయి, ప్రభాతవార్త :
ప్రజల ఆరోగ్యానికి గుడుంబాను నియంత్రణ చేసే ఎక్సైజ్ శాఖ అధికారులే అడ్డు అదుపు లేకుండా వసూళ్ళ దందా చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలంలో గుడుంబా కాయడం, అమ్మకాలు చేస్తున్నారని, నియంత్రణ చేసే వారే లేకుండా పోయారని విమర్శలు వస్తున్నాయి. ఇదే మండలం కాకుండా పసరా , గోవిందరావుపేట, ఏటూరునాగారం, మంగపేట, వాజేడు, మండలాలోని గ్రామాలలో తయారు చేసి ప్లాస్టిక్ క్యాన్‌లలో రహస్యంగా తెచ్చి గ్రామాలలో విక్రయిస్తున్నారు. ఎక్కువగా మహిళలే బెల్లం పానకం తయారు చేసి ప్లాస్టిక్ డ్రమ్ములలో పోసి ఇండ్ల చుట్టూ గల ఆవరణలో భూమి మీద దొరకకుండా పాతిపెడుతున్నారు.

## జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో
# జనగామ కవులు



16లో..

జనగామ, అక్టోబరు 30, ప్రభాతవార్త:
శ్రీశ్రీకళావేదిక యాదాద్రి జిల్లా శాఖ ఆధ్వర్యంలో యాదాద్రిలో ఆదివారం జరిగిన యాదాద్రి కవితోత్సవం జాతీయ శతాధిక కవిసమ్మేళనం జనగామ నుంచి కవులు పాల్గొని కవితగానం చేశారు.

## పింఛన్ డబ్బులు ఇస్తలేరు

నడికూడ,ప్రభాతవార్త:
నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామంలో వృద్ధులకు ఇచ్చే పించన్ డబ్బులు పోస్ట్‌మాన్ సరిగా ఇవ్వడం లేదని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామానికి చెందిన దాసరి లింగమ్మ, గూడూరు రాజయ్య, కాంతమ్మ, ఇజ్జయ్య అనే వృద్ధులు మీడియా ముందు తమ ఆవేదన వ్యక్తపరిచారు.





8లో..

## నమోదైన పెండింగ్ కేసులు
# సకాలంలో పరిష్కరించాలి



16లో..

వరంగల్ పోలీస్ కమీషర్ డా.తరుణ్ జోషి

వరంగల్ క్రైం , ప్రభాతవార్త:
పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని వరంగల్ పోలీస్ కమీషనర్ అధికారులకు పిలుపునిచ్చారు. నెలవారి నేర సమీక్షా సమావేశంలో బాగంగా వరంగల్ పోలీస్ కమీషనర్ గత రాత్రి వెస్ట్ ఈస్ట్ జోన్ల్ అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహించారు.

# అడ్డూ అదుపులేని ఎక్సైజ్ వసూళ్ళ దందా?





(మొదటి పేజీ తరువాయి..)

ఇదిలా ఉండగా గొత్తికోయగూడెంలలో విప్పపువ్వుతో కాచిన నాటుసారాను గొత్తికోయ గిరిజనులు ప్లాస్టిక్ టిన్నులలో తెచ్చి గ్రామాలలో విక్రయిస్తున్నారు. గ్రామాలలో ఎక్కడ చూసినా నాటుసారా అమ్ముకునే దాఖలాలే కనిపిస్తున్నాయి. బెల్ట్‌షాపులలో సైతం నాటుసారాను విక్రయించడం సాగుతుంది. మద్యం లిక్కర్ ధర కన్నా నాటుసారా ధర తక్కువ కావడంతో యువకులు, మహిళలు, వృద్ధులు గుడుంబాపై మక్కువ పెంచుకుని తాగుడుకు అలవాటు పడుతున్నారు.

### ఏ మాత్రం పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు

గుడుంబాను నియంత్రణ చేయాల్సి న ఎక్సైజ్ శాఖ అధికారులు పక్కా సమాచారం అందితే అక్కడికి వెళ్ళి విక్రయదారులతో రహస్యంగా మంతనాలు చేసి ముడుపులు ముట్టడంతో ఏమి పట్టించుకోకుండా తూ .. తూ .. మంత్రంగా తనిఖీ చేసి వెళ్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. విచ్చలవిడిగా అమ్మకాలు సాగుతున్నాయి. ఏ గ్రామంలో .. ఏ వాడలో చూసినా గుప్పెన గుడుంబా వాసనే వస్తుందని అంటున్నారు. గుడుంబా అమ్మకాలను ఎక్సైజ్ శాఖ అధికారులు ఏమనడం లేదంటూ మామూళ్ళు ముడితే ఇలా ఏమి పట్టించుకోవడం లేదని అంటున్నారు. ప్రభుత్వం నెల నెల ఇచ్చే జీతాలు లేట్ కావచ్చు కానీ గ్రామాల నుండి గుడుంబాదారులు ఇచ్చే మామూళ్ళు మాత్రం ప్రతి నెల ఒక రోజు ముందుగానే ముట్టచెపుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. నార్లాపురం పరిసర గ్రామాలలో కోమటిపెల్లిలో విపరీతంగా గుడుంబాను కాస్తున్నారు. బహిరంగంగానే నడుస్తుందని అంటున్నారు.

### గుడుంబాకు మేడారం బెల్లమే దోహదం

గుడుంబా తయారీకి మేడారం బెల్లమే దోహదపడుతుందని ఆరోపణలు వస్తున్నాయి. దేవతలను దర్శించుకునే భక్తులకు విక్రయించేందుకు మేడారం సుమారుగా 2 నుండి 18 షాపుల దాకా పెరిగాయని, భక్తులకైతేనేమో కేజీ రూ.50, అదే రహస్యంగా బయటకు అమ్మితే కేజీకు రూ.100 చొప్పున అమ్ముతున్నారనే విమర్శలు వస్తున్నాయి. భక్తులకు విక్రయించే పేరుతో బయట అమ్మకాలే ఎక్కువగా సాగుతున్నాయని అంటున్నారు. షాపులను నిర్వహించే యజమానుల్లో కొందరు డీజీఎం వాహనాలలో రాత్రి సమయంలో అమ్ముతూ అధిక మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నారని అంటున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులకు మామూళ్ళు ఇవ్వడం .. ఇది పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని అంటున్నారు.

### అనారోగ్యానికి గురై నష్టపోతున్న ఎన్నో కుటుంబాలు

గుడుంబాను తాగుతున్న ఎంతో మంది యువకులు, వృద్ధులు, మహిళలు సైతం అనారోగ్యానికి గురై మంచం పడుతున్నారు. అనారోగ్యానికి గురైన వారిలో చాలా మంది యువకులు పెరాల్సిస్ వచ్చి కాళ్ళు, చేతులు పనిచేయక అవస్థలు పడుతున్నారు. ఎన్నో కుటుంబాలు పోషించేవారు లేక వీధిన పడుతున్నారు. చిన్నవయస్సులోనే పెళ్ళిన వాళ్ళు గుడుంబా తాగి భర్త మృతితో చాలా మంది మహిళలు వివాహితులు అవుతున్నారు. తాడ్వాయి, మంగపేట, పసరా మండలాలలో విచ్చలవిడిగా గుడుంబా అమ్మకాలు .. మూడు పువ్వులు .. ఆరు కాయలు సాగుతుంది.

# అతిథి ఉపాధ్యాయులకు దరఖాస్తుల ఆహ్వానం

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**



**భద్రాచలం, ప్రభాతవార్త :**

2022-23 విద్యాసంవత్సరమునకు గాను ఖమ్మం రీజియన్‌లో గల గిరిజన సంక్షేమ గురుకుల నాలుగు డిగ్రీ కళాశాలలో తాత్కాలిక ప్రాతిపదికన పనిచేయుటకు బోధన సిబ్బంది(గెస్ట్ ఫ్యాకల్టీ) కొరకై అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు ఒక ప్రకటనలో తెలిపారు. బోధన సిబ్బంది నియామకం పొందలనుకునే అభ్యర్థులు పీజీ నందు 55%తో పాటు నెట్/ సెట్/ పీహెచ్‌డీలలో ఏదైనా అర్హత కలిగి ఉండాలని, అట్టి అర్హతలు గల అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు. ఖమ్మం రీజియన్ ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం మొత్తం ఆరు పోస్టులు కలవని ఇంగ్లీష్-1, కెమిస్ట్రీ-2, బోటనీ-1, జువాలజీ-1, కామర్స్-2 పోస్టులకు అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను నకలు విద్యార్హతల ధ్రువ పత్రములతో జతపరిచి నేరుగా ఈనెల 31 ఉదయం 10:00 నుండి నవంబర్ 22 సాయంత్రం 5 గంటల వరకు గిరిజన సంక్షేమ గురుకుల బాలురు డిగ్రీ కళాశాల మణుగూరు, భద్రాచలం నందు కార్యాలయం పని దినాలలో మాత్రమే సమర్పించాలని, దరఖాస్తు ఫాం ఖరీదు రూ.100/- చెల్లించాలని అభ్యర్థులు సాధించిన అర్హత మార్కులు ఆధారంగా మాత్రమే ఎంపిక చేయబడునని ఆయన తెలుపుతూ పైన చూపిన ఖాళీల సంఖ్యను తగ్గించుట పెంచుటకు, ఈ ప్రకటన పూర్తిగా రద్దు పరచుటకు ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ భద్రాచలం వారికి పూర్తి అధికారం కలదని ప్రాంతీయ సమన్వయ అధికారి గురుకులం ఖమ్మం రీజియన్(గురుకులం సెల్ ఇంచార్జ్) డేవిడ్‌రాజ్ తెలుపుతూ, ఇంకా ఏమైనా వివరాలు కావాలంటే సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9441897606 ద్వారా తెలుసుకోవాలని, మహిళా కళాశాలలో మహిళలను మాత్రమే నియమించబడునని ఆయన అన్నారు.

# 151 బిఎన్ సీఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలు

**చర్ల ప్రభాతవార్త:**

జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని 151 బిఎన్ సీఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో కలివేరు నుండి చర్ల, ఆర్.కొత్తగూడెం ప్రాంతం వరకు బైక్, సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఎస్‌హెచ్ యొక్క సమర్ధవంతమైన మార్గదర్శకత్వం, దర్శకత్వంతో అరవింద్ రాయ్, డిఐజీపీ(ఓపీఎస్) కొంటా, ఎస్.ప్రదుమ్నకుమార్ సింగ్, కమాండెంట్, బైక్, సైకిల్ ర్యాలీని కలివేరులోని 151 బిఎన్ సిఆర్‌పిఎఫ్ హెడ్‌క్వార్టర్ నుండి చర్ల వరకు ఫ్లాగ్ చేసి, 20కి.మీ. దాటి చర్ల మండలం ఆర్.కొత్తగూడెం ఏరియాలో ముగించారు. తమ ఆయుధాలతో ఐక్యతను చాటేందుకు మానవహారంగా ఏర్పాటు చేసారు. సిఆర్‌పిఎఫ్ అధికారులు, సిబ్బంది తమ బైక్, సైకిల్‌పై త్రివర్ణ పతాకాన్ని పట్టుకుని, ర్యాలీ మొత్తం ఉత్సాహంగా ఉన్నారు. వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారని తెలియజేశారు. భిష్ణు చరణ్ మువాంఖియా రెండవ స్థానంలో ఎస్‌హెచ్ అయోధ్య సింగ్, రెండవ కమాండ్ ఎస్‌హెచ్ ఈ ర్యాలీలో డిసి రంజన్ ప్రకాష్ పాల్గొన్నారు. సందేశంలో స్వాతంత్ర్యం సమయంలో వివిధ రాష్ట్రాలను భారత యూనియన్‌లో విలీనం చేసిన విషయాన్ని బిష్ణు చరణ్ మువాంఖియా గుర్తుచేసుకున్నారు. ఎందుకుంటే జాతీయ ఐక్యతా దినోత్సవం యొక్క రూపశిల్పి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్‌కు చెందుతుంది. మనమందరం ఐక్యంగా జీవించినప్పుడే దేశంలో శాంతి అభివృద్ధి సాధ్యమవుతుంది. సిఆర్‌పిఎఫ్ ప్రజాస్వామ్య సంస్థల భద్రతకు భరోసా ఇస్తోందని, జాతీయ వ్యతిరేక శక్తులచే పౌర సమాజాన్ని స్వాధీనం చేసుకోకుండా నిరోధిస్తుందని ఆయన అన్నారు. ఈ ర్యాలీలో పాల్గొన్న ఇతర సిబ్బంది కూడా ర్యాలీలో భాగం కావడం విశేషం.



# ఘనంగా రామయ్య నిత్యకళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**-ఆగిన తునికాకు బోనస్‌ను కార్మికులకు అందించాలి**

**-సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు**




**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

మహాత్మగాంధీ జాతీయ ఉపాధి పథకం ద్వారా కూలీ పనులు చేస్తున్న వారికి పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని 2016 నుండి తునికాకు కార్మికులకు నిలిచిపోయిన బోనస్‌లను చెల్లించాలని సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ములకపాడు గ్రామంలో ఉన్న యలమంచి సీతారామయ్యభవన్‌లో సిపీయం పార్టీ మండల కమిటీ సమావేశం ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మచ్చా వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ .. గత రెండు సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ బిల్లులను కూలీలకు విడుదల చేయాలని, ఉపాధి కూలీలు ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. 2016వ సంవత్సరం నుండి ఏజెన్సీ ప్రాంతంలో తునికాకు కార్మికులు రెండవ పంటగా భావించి శ్రమించిన వారికి తునికాకు బోనస్‌లు రావడం లేదని, ప్రభుత్వాలు స్పందించి తునికాకు కార్మికులకు బోనస్‌లు అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, పత్తికి క్వింటాకు రూ.15వేలు, వరి ధాన్యానికి క్వింటాకు రూ.3వేలు మద్దతు ధర ప్రకటించాలని ఆయన ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలంలో గిరిజన రైతులు త్రిఫేజ్ విద్యుత్ సరఫరా కోసం నగదు చెల్లించిన ఇప్పటి వరకు విద్యుత్ శాఖ అదికారుల నుండి ఎటువంటి స్పందన లేదని ఆయన దుయ్యబట్టారు. ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో సీపీయం పార్టీ తరుపున పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీయం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, సరియం రాజమ్మ, యలమంచి శ్రీనుబాబు, మర్మం సమ్మక్క, వాగే ఖాదర్‌బాబు, కూరం వీరభద్రం, సోయం వీరాజు, మహ్మద్‌భేగ్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా మిషన్‌భగీరథ వాటర్ ట్యాంకు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలోని మిషన్‌భగీరథ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేపట్టిన మంచినీటి సరఫరా పథకం విఫలమైందని, మండలంలోని అనేక గ్రామాలలో మిషన్‌భగీరథ ద్వారా మంచినీరు అందడం లేదని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద డివిజన్ నాయకులు సాయన్న విమర్శించారు. మండల పరిధిలోని అడవి రామవరం గ్రామంలో మిషన్‌భగీరథ ట్యాంకు వద్ద గ్రామస్తులతో కలిసి ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ .. అడవి రామవరం గ్రామంలో మిషన్‌భగీరథ వాటర్ ట్యాంకు నిరూపయోగంగా ఉందని, మంచినీటి కోసం గ్రామస్తులు ఎదురుచూస్తున్నారని, ఇంతవరకు గ్రామంలో మిషన్‌భగీరథ నీటిని సరఫరా చేయకపోవడం ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్యదోరణికి అద్దం పడుతుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సున్నం వీరభద్రం, సున్నం సునీత, ఆదిలక్ష్మి, రంగమ్మ, రజీత సీతారాములు, తిరుప తమ్మ, వెంకటమ్మ, వీరమ్మ, రజిని తదితరులు పాల్గొన్నారు.

పరకాల వార్త

# కార్తీకం... కూరగాయ ధరలపై ప్రభావం

## ఇప్పుడిప్పుడే పెరుగుతున్న దిగుమతులు

పరకాల- ప్రభాతవార్త

కార్తీక మాసం ఎంతో పవిత్రం. అయ్యప్ప మాల దారణలతో పాటు సాధారణ ప్రజలు కూడా ఈ నెలలో మాంసాహారం జోలికి పోరు. ఎంత భక్తి శ్రద్దలతో కార్తీక మాస పూజలు, అర్చనలు, నిర్వహిస్తారు. ప్రతి సోమవారం శివాలయాలకు భక్తులు పోటెత్తుతారు. ఈ క్రమంలో కూరగాయల వాడకం రెట్టింపవుతోంది. దీంతో వీటి ధరలు కూడా ఆకాశం వైపుకు తొంగిచూస్తాయి. ఇది ప్రతి ఏటా కార్తీక మాస సీజన్‌లో ఎదురయ్యే అనుభవమే. ఈ క్రమంలో గత రెండు నెలలుగా భారీ వర్షాలకు కూరగాయల పంట దిగుబడి తగ్గిపోయింది. జిల ఆలోలని ప్రధాన మార్కెట్‌లైనా వరంగల్, పరకాల తదితర



ప్రాంతాలకు కూరగాయలు రావడం గణనీయంగా తగ్గిపోయింది. నాలుగు రోజుల నుంచి ఇప్పుడిప్పుడే దిగుమతులు పెరిగాయి. అయితే ధరలు అదే స్థాయిలో పెరుగుదలను నమోదు చేస్తున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి అయ్యే సరుకులు కూడా క్రమేపి పెరుగుతున్నాయి. ఆగస్టు మొదటి వారంలో కిలో రూ.15 ఉండే ఉల్లి గత నెలలో రూ.25కు చేరింది. మిగిలిన కూరగాయలు గత వారంలో పోలిస్తే ఈ వారం పెరుగుదల నమోదు చేసాయి. ఈ నెల రోజుల్లో వీటి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని కూరగాయల హోల్ సేల్ వర్తకులు చెబుతున్నారు.

**పెరుగుదల ఇలా....**

కిలో రూ.80కు కూరగాయలు చేరిన పరిస్థితి ఉంది. ప్రస్తుతం ఉల్లిగడ్డ కిలో రూ.25 మిర్చి 40, అల్లం రూ.80, ఆలుగడ్డ రూ.40, దొండ రూ.40, బెండ రూ.40, కొత్తిమీర కట్ట రూ.80, వంకాయలు రూ.60, క్యారెట్ రూ.80, క్యాప్సికం రూ. 80, క్యాబేజీ రూ.60, టమాటా రూ.40, పొట్ల కాకర కాయలు రూ.80, బీర రూ. 40, బీట్ రూట్ రూ.80 ఇలా ధరలున్నాయి.

## భారత్ జోడో యాత్రని డైవర్ట్ చేయడానికి బిజెపి, టిఆర్ఎస్‌ల డ్రామాలు



పరకాల, అక్టోబర్ 30, ప్రభాతవార్త

కాంగ్రెస్ భారత్ జోడో యాత్రను పక్కదారి పట్టించేందుకే టిఆర్ఎస్, బిజెపిలు తగువులాడుకుంటున్నాయని ఇనుగాల యువసేన పట్టణ అధ్యక్షుడు బొచ్చు రాకేష్ అన్నారు. ఆదివారం ఆయన ఈ మేరకు ఒ పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, భారత్‌జోడో యాత్ర తెలంగాణలో అడుగుపెట్టిన సందర్భాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ రెండు పార్టీలు ఓర్వలేక, తట్టుకోలేక, ఏమిచేయాలో అర్థంకాక ఇలాంటి పిచ్చి పిచ్చి డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు వారి సొంత మీడియాని ఉపయోగించి, నలుగురు ఎమ్మెల్యేలపై న్యూస్‌చూపిస్తూ, ప్రజల మైండ్ డైవర్ట్ చేయడానికి నాటకాలడుతున్నాయన్నారు. ఇలాంటి పిచ్చి డ్రామాలు ఎన్ని వేసినా, ఎన్ని రకాలుగా అడ్డుపడినా, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ఇలాంటి చేతకాని ప్రభుత్వాలను గద్దెదించే వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే, రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కృషిచేస్తారని అన్నారు.

## ఘనంగా కార్తీక మాస ప్రత్యేక పూజలు





పరకాల, అక్టోబర్ 30, ప్రభాతవార్త

కార్తీక మాసం ఆదివారం సందర్భంగా పరకాలలోని భవానీ కుంకుమేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి కోమాళ్లపల్లి నాగభూషణశర్మ, ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్వామి వారికి మహాన్యాస రుద్రాభిషేకం అభిషేకాలు చేశారు. అనంతరం స్వామివారికి అన్న పూజ అలంకరణలో అమర్నాథ్ లింగ అలంకరణ చేయడం జరిగింది. అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కుంకుమేశ్వర స్వామి దేవస్థానములో 5వ రోజు కార్తీక మాసోత్సవ మహా అన్నదాన మహోత్సవములు అత్యంత వైభవముగా శైవాగామోక్తముగా ప్రముఖ శైవాగమ పండితులు బ్రహ్మశ్రీ కోమాళ్లపల్లి సంపత్‌శర్మ ఆచార్యత్వమున నిర్వహించారు. ఉదయం 5గం సుప్రభాత సేవ, ఉత్సవ అనుజ్ఞ మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, రుద్రయాగారంభం హోన్నదానం నిర్వహించినట్లు చైర్మన్ తెలిపారు. మహాఅన్నదానము గుండబోయిన మంజుల రవి దంపతులచే అన్నదాన కార్యక్రమం చేపట్టారు. నేడు సోమవారంను పురస్కరించుకొని విశేష పూజలు నిత్యాహినికం విశేష మహాలింగార్చన, ఆకాశ దిపోత్సవ కార్యక్రమములు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు భక్తులు పాల్గొన్నారు.

## చౌటపల్లిలో ఉచిత వైద్య శిబిరం

పర్వతగిరి, ప్రభాతవార్త



పర్వతగిరి మండలంలోని చౌటపల్లి గ్రామంలో శ్రీసన్ లైవ్ హాస్పిటల్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఎండి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ అన్వేష్‌గౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పదివేల విలువ గల మందులను అనారోగ్య సమస్యలున్న వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొరారపు ఉమా, స్థానికులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కుట్రలు చెల్లవు...

### మునుగోడులో బిజెపిదే విజయం

### మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి



పరకాల, అక్టోబర్ 30, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో మునుగోడు ఉప ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. బిజెపి అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి గెలుపు కోసం ఆ పార్టీ శ్రేణులు తమ ప్రచార వేగాన్ని పెంచారు. ఈ నేపథ్యంలో మర్రిగూడెం మండల ఇంచార్జిగా కీలక బాధ్యతలు చేపట్టిన మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఆదివారం మాజీ ఎంపీ రవీంద్రనాయక్‌తో మునుగోడు నియోజకవర్గం మర్రిగూడెం మండలం లెంకలపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మునుగోడు ఓటర్ల నుండి విశేష స్పందన లభిస్తోందని, తమ ఓటు రాజగోపాల్‌రెడ్డి కమలం పువ్వు గుర్తుకేనంటూ స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారన్నారు. ఇక మునుగోడులో టిఆర్ఎస్ ఓడిపోతుందనే భయంతో కేసిఆర్ ఎమ్మెల్యేల కొనుగోలంటూ సరికొత్త డ్రామకు తెరలేపి బిజెపిపై బురద జల్లే ప్రయత్నం చేశారని కానీ సీన్ బెడిసి కొట్టిందన్నారు. హైకోర్టు సైతం ఈ వ్యవహారాన్ని తప్పుబట్టిందని, తెలంగాణ ప్రజలు కేసిఆర్ అండ్‌కో అంటే ఛీదరించుకుంటున్నారన్నారు. ఈ ఉప ఎన్నికల ద్వారా మునుగోడు ప్రజలు కేసిఆర్ ప్రభుత్వానికి బుద్ది చెబుతారని హెచ్చరించారు. మునుగోడు ప్రజలు చాలా చైతన్యవంతమైన వారు అని మునుగోడు అభివృద్ధి కోసం రాజీనామా చేసిన మునుగోడు అభ్యర్ధి అయినా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వేపే ప్రజలు మొగ్గు చూపుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి, మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజ భద్రయ్య, నాయకులు జంగిలి నర్సింహారావు, బలబద్ర రాజు, టోనిట్ పాల్గొన్నారు.

## ఆర్సీహెచ్ 797 విత్తనంతో పత్తి అధిక దిగుబడి

తిరుమలాయపాలెం ప్రభాతవార్త



రాశీ కంపెనీ వారి ఆర్సీ హెచ్ 797 మేలు రకం విత్తనాలు ద్వారా పంటలు అధిక దిగుబడి సాధిస్తాయని కంపెనీ జిల్లా మేనేజర్ రమణ కుమార్ ఆదివారం పేర్కొన్నారు. రాశీ ఆర్సీ హెచ్ 797 వారి పత్తి విత్తనాల ద్వారా పంట అన్ని విత్తనాల కంటే ముందు పూత, కాపు దశకు వస్తుందని అన్నారు. మండల పరిధిలోని తిమ్మక్కపేట గ్రామంలో వాలూరి రాము అనే రైతు రెండు ఎకరాల్లో రాశీ కంపెనీ ఆర్సీ హెచ్ 797 రకాన్ని పత్తి పంటను సాగు చేయగా అధి అధిక దిగుబడి సాధించి చీడపీడలను ఎదుర్కొని అధిక వర్షాలను సైతం తట్టుకొని అధిక దిగుబి సాధించవచ్చని అన్నారు. రైతులు మేలు రకం విత్తనాలను ఎంచుకోవడం ద్వారా పెట్టుబడి తగగ్గుతుందని అన్నారు. పత్తిపంట క్షేత్ర ప్రదర్శనకి చుట్టుపక్కల ప్రాంతాల రైతులు పాల్గొని పత్తి పంటను పరిశీలించి రైతులు సంతోషం వ్యక్తం చేశారు. కంపెనీ జిల్లా మేనేజర్ రమణకుమార్, డిస్ట్రిబ్యూటర్ నల్లజల్లా సత్యనారాయణ, కంపెనీ ప్రతినిధులు రమేష్, రైతులు పాల్గొన్నారు.

## మునుగోడు ప్రచారంలో బిజెపి నాయకులు



రాయపర్తి, అక్టోబర్ 30, ప్రభాతవార్త

మునుగుడో ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీలో అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మునుగోడు మున్సిపాలిటిలోని 37, 41వ బూత్లో ఇంటింటి ప్రచారంలో భాగంగా మాజీ శాసన సభ్యులు, చౌటుప్పల్ ఎన్నికల ఇంచార్జి రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు డప్పు చప్పుళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కోమటిరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి ఓటు వేసి గెలిపించాలని మాజీ శాసన సభ్యులు వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, వరంగల ఉమ్మడి జిల్లా పూర్వ జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్‌రెడ్డి, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోరాచ కార్యవర్గ సభ్యులు జడ సతీష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంజా వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కుందూరు మహేందర్‌రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి పింగిలి సంపత్‌రెడ్డి, వర్దన్నపేట, రాయపర్తి, పర్వతగిరి, మండలాల అధ్యక్షులు రాయాపురపు కుమారస్వామి, వడ్లకొండ రవి, జాటోతు శ్రీనివాస్‌నాయక్, వరంగల్ జిల్లా మహిళా మోర్చా నాయకురాల్లు బంగారిగడ్డ ప్రాంత బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్య.కా.మహాసభల జయప్రదం కోసం విస్తృత ప్రచారం



నేలకొండపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్తః

డిసెంబర్ 5,6వ తేదీలలో ఖమ్మంలో జరుగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మూడవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండల వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఎం గ్రామశాఖల ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం చెరువుమాధారం గ్రామం నందు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి కరపత్రాలను అందచేస్తూ మహాసభల ప్రాధాన్యతను వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు కేవి రామిరెడ్డి, మండల కార్యదర్శి దుగ్గి వెంకటేశ్వర్లు, రైతు సంఘం రాష్ట్ర నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు మందడపు మురళీకృష్ణ, కూరపాటి అప్పారావు, కూచిపూడి శ్రీదేవి, సిపిఎం నాయకులు ఎరదేశి నర్సింహారావు, ఎస్‌కే.మజీద్, పాలకుర్తి బోదయ్య, నాగవెల్లి తిరపతయ్య, పాలకుర్తి స్వామి, ఎస్‌కే.మహిమూద్, యాకయ్య, నూకతోటి లక్ష్మయ్య, కేవీచారీ తదితరులు

# నర్సంపేట వార్త

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ఖానాపురం, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీవిద్య నిలయం పాఠశాలలో 2000-2001లో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం మండలంలోని పాఖాల సరస్సు వద్ద సమ్మేళనం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి తీపి గుర్తులు గుర్తు చేసుకున్నారు. బాల్యంలో ఏర్పడిన స్నేహాలు ఎప్పటికి ఉంటాయని ఆ చిన్న వయస్సులో ఎలాంటి కల్మషాలు, స్వార్థాలు లేకుండా స్నేహ బంధాలు ఏర్పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భార్గవి, జ్యోతి, అరుణ, చైతన్య, క్రాంతికుమార్, శ్రీనివాస్, పరమేష్, కృష్ణంరాజు, ఎజీస్, సాధిక్, సురేష్, లక్ష్మణ్, మోహన్, అశోక్, యాకన్న, జీవన్, సురేష్, హరీష్‌రావు, రమేష్, ఉపేందర్‌రెడ్డి, శ్రీనివాస్, సంతోష్, అశోక్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## లాంపిస్కిన్ వైరస్‌తో మృతిచెందిన ఎద్దు



**నల్లబెల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

ఇటీవల కొత్తగా సోకుతున్న లాంపి స్కిన్ వైరస్‌తో దుక్కిటెద్దు మృతిచెందిన సంఘటన మండలంలోని మూడుచెక్కలపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. బాదితుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన గుగులోతు సుందర్ అనే రైతు తన వ్యవసాయ పనులను ముగించుకొని ఇంటివద్ద దుక్కిటెద్దును ఉంచడంతో ఆదివారం ఉదయం లాంపి స్కిన్ వైరస్‌తో మృతిచెందిందని దీని విలువ 45వేల రూపాయలు ఉంటుందని రైతు ఆవేదనవ్యక్తం చేశారు. ఎద్దుమృతితో రైతుకుటుంబం కన్నీటి పర్యంతమైంది.

## నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు

**నల్లబెల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త**



రైతులు నాణ్యమైన విత్తనాలను గుర్తించి ఆ విత్తనాలను నాటి అధిక దిగుబడులు పొందాలని రాశీసీడ్స్ వరంగల్ జిల్లా మేనేజర్ పీ.రాజిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రుద్రగూడెం గ్రామానికి చెందిన సంకపల్లి రామ్‌చందర్‌రెడ్డి పత్తిపంటలో రైతు ప్రదర్శనక్షేత్రం ఆదివారం నిర్వహించారు. ఈ ప్రదర్శనకు చుట్టు ప్రక్కల గ్రామాల నుండి సుమారు 200 మంది రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేనేజర్ రాజిరెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన పత్తి విత్తనాలను నాటే ముందు పలుమార్లు ఆలోచించి ఎన్నుకోవాలని ఆయన కోరారు. రాశీసీడ్స్ విత్తనం కాయసైజ్ చాలా పెద్దగా ఉంటుందని పత్తి తీయడం సులువు అవడంతో పాటు రైతులకు అధిక దిగుబడి వస్తుందని ఆయన పేర్కొన్నారు. అధిక వర్షాలు ఉన్నప్పటికి అలాంటి వాతావరణ విపత్తును తట్టుకొని రాశీసీడ్స్ మంచి ఫలితాలను ఇచ్చిందన్నారు. అనంతరం సంబందిత రైతును వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అధికారి రాము, నాగరాజు, వివిధ గ్రామాల రైతులు, డిస్ట్రిబ్యూటర్లు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న పాలకులు

**నర్సంపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త**



ప్రజాస్వామ్య వ్యవస్థను కాలరాస్తు నైతిక విలువలను, ప్రజా సమస్యలను గాలికి వదిలి ఓట్లు సీట్లు అధికారం దోపిడే లక్ష్యంగా బిజెపి టిఆర్ఎస్ పార్టీలు పాలన కొనసాగిస్తున్నారని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పెద్దారపు రమేష్, జిల్లా కార్యదర్శి గోనె కుమారస్వామి అన్నారు. ఆదివారం మద్దికాయల ఓంకార్ 14వ వర్ధంతి పక్షోత్సవాల ముగింపు సందర్భంగా నర్సంపేట, పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించి స్థానిక ఓంకార్ భవన్‌లో డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్ అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వారు మాట్లాడుతూ మచ్చలేని మహానాయకుడు మద్దికాయల ఓంకార్ నర్సంపేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన యావత్తు రాష్ట్ర పేద ప్రజల గొంతుకగా అసెంబ్లీలో గొంతు వినిపించి అసెంబ్లీ టైగర్‌గా పేరుగాంచినారని ఎలాంటి స్వార్థ ్య ప్రయోజనాలు ఆశించకుండా ప్రాణాలను సైతం లెక్కచేయక కష్టజీవుల పక్షాన నిలబడిన గొప్ప మార్క్సిస్టు నాయకుడని ఆయన లేని లోటు స్పష్టంగా కనబడుతున్నదని, ప్రస్తుత రాజకీయాలు నైతిక విలువలు లేకుండా సామాజిక స్పృహ కోల్పోయి గెలవడమే లక్ష్యంగా అనేక తప్పుడు పద్ధతులతో బిజెపి టిఆర్ఎస్ లాంటి బూర్జువ పార్టీలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు కామ్రేడ్ మంద రవి, కుసుంబ బాబురావు, వంగాల రాగసుధ, నాగెల్లి కొమురయ్య, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, జిల్లా నాయకులు సింగతి మల్లికార్జున్ కేశెట్టి సదానందం, కల్లకోట్ల యాదగిరి, గట్టిగ జమున జన్ను రమేష్, దామ సాంబయ్య, మార్త నాగరాజు, గూడ సాయిరాం, కంకణాల మల్లికార్జున్ మంద బాబు, గుగులోతు అరుణ , నాయక్, చల్లేటి సీతారాములు, అనుమాండ్ల రమేష్, సిరిబొమ్మల భాస్కర్, కొమురయ్య, గాజుల వెంకటయ్యలతో పాటు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతు రుణమాఫీ

### భారత్ జోడో యాత్రలో నర్సంపేట నాయకులు



**నర్సంపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి రాగానే రైతు రుణమాఫీతో పాటు దరణి రద్దు, విద్య వైద్యానికి అత్యధిక బడ్జెట్‌ను కేటాయించినున్నట్లు భారత్ జోడో యాత్రలో భావి భారత ప్రధాని రాహుల్‌గాంధీ వెల్లడించినట్లు నర్సంపేట కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మూడు రోజులుగా భారత్ జోడో యాత్రలో ఏఐసిసి సభ్యులు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో పాటు నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మున్సిపాలిటి ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు ఒర్సు తిరుపతి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రభాతవార్తతో మాట్లాడుతూ రాహుల్‌గాంధీతో నాలుగు రోజులుగా పాదయాత్రలో పాల్గొన్నామని ఆయన ప్రజలతో మమేకమై పలు హామీలను ఇచ్చారన్నారు. విద్యార్థులు, రైతులు, కులవృత్తిదారులని కలిసి ప్రస్తుతం వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటున్నారని అధికారంలోకి రాగానే సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం కృషి చేయనున్నట్లు రాహుల్‌గాంధీ హామి ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని మచ్చల్ నుండి శాద్‌నగర్ వరకు వంద కిలో మీటర్ల పాదయాత్రలో పాల్గొన్నామని తెలిపారు. నర్సంపేట నుంచి అధిక సంఖ్యలో కార్యర్తలు జోడో యాత్రకు హాజరు కానున్నట్లు వారు తెలిపారు. యూత్ నాయకులు గొర్రె నవీన్, గోపు చందర్, సంతోష్‌లు

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### - సీఐ పులి రమేష్‌గౌడ్

**నర్సంపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని స్థానిక సిఐ పులి రమేష్‌గౌడ్ అన్నారు. ప్రధాన కూడల్లలో వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనదారులు తప్పనిసరి ఆర్సీ బుక్, డ్రైవింగ్ లైసెన్స్ ఇతర పత్రాలు ఉండాలని అదేవిధంగా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఆయనతో పాటు ఎస్ఐలు బొజ్జ రవీందర్,లక్ష్మి పాల్గొన్నారు.



## ఎంఆర్‌పిఎస్ టిఎస్ నూతన యూత్ కమిటీ ఎన్నిక



**చెన్నారావుపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

ఎంఆర్‌పిఎస్ టిఎస్ జాతీయ అధ్యక్షుడు మోడి పాపన్న రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనాన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేదాసి మోహన్, రాష్ట్ర కార్యదర్శి ఆరెపల్లి బాబన్న, జిల్లాఅధ్యక్షుడు నమిడ్ల చిన్నస్వామి, ఆదేశాల మేరకు, మండల యూత్ అధ్యక్షుడు జంగిలి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి నర్మెట యాదగిరి హాజరై నూతన యూత్ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెవలిపారు. మండలంలోని పాత ముగ్ధుంపురం గ్రామంలో ఎంఆర్‌పిఎస్ టిఎస్ నూతన యూత్ కమిటీ అద్యక్షుడిగా సుంకరి రాజ్‌కుమార్(సన్నీ) ప్రధాన కార్యదర్శి గద్దల ప్రశాంత్, అధికార ప్రతినిధి సుంచు రాజశేఖర్, ఉపాధ్యక్షుడు చేరిపల్లి రాకేష్, కార్యదర్శి తల్లపెల్లి రాకేష్, కోశాధికారి పరికి నవీన్, గౌరవ అధ్యక్షులు గుర్రం స్వామిలను ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు గద్దల సాయికుమార్, సుంకరి సందీప్, జన్ను రాజ్‌కుమార్, సుంకరి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## జల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**చెన్నారావుపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

మండలంలోని జల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ గరిగే సతీష్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టడం కోసం సుమారు 5లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాటా శ్రీనివాస్ ఇంటి నుంచి మేయిన్ రోడ్డు వరకు జరిగిందన్నారు. సుమారు 90 మీటర్ల వరకు రోడ్డు నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొర్ర రజిత శ్రీనివాస్, బోడ రంజాన్, సుభాన్, అక్బర్, కాట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# శివయ్యకు ఘనంగా రుద్రాబిషేకం



**గూడూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

పవిత్ర కార్తీక మాసోత్సవ వేడుకలను గూడూరులోని సనాతన శివాలయంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు పార్వతీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం ఆలయ గర్భ గుడిలో శివలింగం వద్ద శంఖు నాదం, జేగంట, ఢమరుకం ధ్వనుల మధ్య పంచ హారతి, కర్పూర హారతి కార్యక్రమం నిర్వహించారు. ఉదయం, సాయంత్రం రెండు పూటలా రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, దూపదీప నైవేద్యాలు సమర్పించారు. సాయంత్రం యదావిధిగా ఆలయ ధ్వజస్థంభం వద్ద శివనామస్మరణ మధ్య ఆకాశ దీపాన్ని ఆవిష్కరించారు. ఆదివారం నాటి వేడుకల్లో ఆలయ కమిటి ప్రతినిధులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# కస్తూరిబా పాఠశాలను సందర్శించిన జెడ్పీటీసి



**గూడూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కస్తూరిబా గిరిజన బాలికల గురుకుల విద్యాలయాన్ని గూడూరు జెడ్పీటీసి సభ్యురాలు గుగులోతు సుచిత్రబాలునాయక్ ఆదివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా బాలికలతో మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. ప్రతి నిత్యం వారికి అందిస్తున్న ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన మెనూ ఖచ్చితంగా పాటిస్తూ ప్రతినిత్యం నాణ్యమైన ఆహారం అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో నిర్మాణదశలో ఉన్న అంగన్‌వాడీ భవనాన్ని జెడీ ్పటీసి పరిశీలించారు. భవన నిర్మాణం పూర్తి చేయడంలో జాప్యం చేస్తున్నారని స్థానికులు పలువురు జెడ్పీటీసి ధృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో జెడ్పీ సెక్టార్ కింద రూ.5 లక్షల నిధులతో మంజూరైన సిసిరోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ పూనెం యాకయ్యతో కలిసి జెడ్పీటీసి సభ్యురాలు సుచిత్ర లాంఛనంగా ప్రారంభించారు. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి సిఎం కెసిఆర్ నేతృత్వంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యం శ్రీనివాస్, యాకయ్య, వల్లెపు శ్రీనివాస్ తదితరులు పాలొ ్గన్నారు.

## మునుగోడు ప్రచారంలో బిజెపి నాయకులు



**రాయపర్తి, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

మునుగుడో ఉప ఎన్నికలో భారతీయ జనతా పార్టీలో అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మునుగోడు మున్సిపాలిటిలోని 37, 41వ బూత్లో ఇంటింటి ప్రచారంలో భాగంగా మాజీ శాసన సభ్యులు, చౌటుప్పల్ ఎన్నికల ఇంచార్జి రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు డప్పు చప్పుళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కోమటిరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి ఓటు వేసి గెలిపించాలని మాజీ శాసన సభ్యులు వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, వరంగల ఉమ్మడి జిల్లా పూర్వ జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్‌రెడ్డి, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోరాచ కార్యవర్గ సభ్యులు జడ సతీష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంజా వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కుందూరు మహేందర్‌రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి పింగిలి సంపత్‌రెడ్డి, వర్ధన్నపేట, రాయపర్తి, పర్వతగిరి, మండలాల అధ్యక్షులు రాయాపురపు కుమారస్వామి, వడ్లకొండ రవి, జాటోతు శ్రీనివాస్‌నాయక్, వరంగల్ జిల్లా మహిళా మోర్చా నాయకురాల్లు బంగారిగడ్డ ప్రాంత బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్య.కా.మహాసభల జయప్రదం కోసం విస్తృత ప్రచారం



**నేలకొండపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్తః**

డిసెంబర్ 5,6వ తేదీలలో ఖమ్మంలో జరుగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మూడవ రాష్ట్ర మహసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండల వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఎం గ్రామశాఖల ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం చెరువుమాధారం గ్రామం నందు విస్తృతంగా ప్రఛారం నిర ్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి కరపత్రాలను అందచేస్తూ మహసభల ప్రాధాన్యతను వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి ్ల మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు కేవి రామిరెడ్డి, మండల కార్యదర్శి దుగ్గి వెంకటేశ్వర్లు, రైతు సంఘం రాష్ట్ర నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘ ం మండల నాయకులు మందడపు మురళీకృష్ణ, కూరపాటి అప్పారావు, కూచిపూడి శ్రీదేవి, సిపిఎం నాయకులు ఎరదేశి నర్సింహారావు, ఎస్‌కే.మజీద్, పాలకుర్తి బోడయ్య, నాగవెల్లి తిరపతయ్య, పాలకుర్తి స్వామి, ఎస్‌కే.మహిమూద్, యాకయ్య, నూకతోటి లక్ష్మయ్య, కేవిచారీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక మాస ప్రత్యేక పూజలు

**పరకాల, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

కార్తీక మాసం ఆదివారం సందర్భంగా పరకాలలోని భవానీ కుంకుమేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాని పూజారి కోమాళ్లపల్లి నాగభూషణశర్మ, ఆలయ చైర్మన్ గందె





వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్వామి వారికి మహన్యాస రుద్రాభిషేకం అభిషేకాలు చేశారు. అనంతరం స్వామివారికి అన్న పూజ ఆలంకరణలో అమర్నాథ్ లింగ అలంకరణ చేయడం జరిగింది. అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కుంకుమేశ్వర స్వామి దేవస్థానములో 5వ రోజు కార్తీక మాసోత్సవ మహా అన్నదాన మహోత్సవములు అత్యంత వైభవముగూ శైవాగామోక్తముగా ప్రముఖ శైవాగమ పండితులు బ్రహ్మశ్రీ కోమాళ్లపల్లి సంపత్‌శర్మ ఆచార్యత్రృమున నిర్వహించారు. ఉదయం 5గం సుప్రభాత సేవ, ఉత్సవ అనుజ్ఞ మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, రుద్రయాగారంభం హొన్నదానం నిర్వహించినట్లు చైర్మన్ తెలిపారు. మహాఅన్నదానము గుండబోయిన మంజుల రవి దంపతులచే అన్నదాన కార్యక్రమం చేపట్టారు. నేడు సోమవారంను పురస్కరించుకొని విషేశ పూజలు నిత్యాహినికం విషేశ మహాలింగార్చన, ఆకాశ దిపోత్సవ కార్యక్రమములు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# పింఛన్ డబ్బులు ఇస్తలేరు...





**నడికూడ, ప్రభాతవార్త:**

నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామంలో వృద్దులకు ఇచ్చే పించన్ డబ్బులు పోస్ట్‌మాన్ సరిగా ఇవ్వడం లేదని వృద్దులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన దాసరి లింగమ్మ, గూడూరు రాజయ్య, కాంతమ్మ, ఇజ్జయ్య అనే వృద్దులు మీడియా ముందు తమ ఆవేదన వ్యక్తపరిచారు. ప్రతీ నెల ఇబ్బందులు పెడుతూ నెల తర్వాత ఇస్తున్నట్టు వారు చెబుతున్నారు. ఇప్పటి వరకు పించన్ డబ్బులు ఇవ్వలేదని కార్యదర్శి తంబ్ పెట్టినప్పటికీ డబ్బులు అందనట్టు వారు తెలిపారు. అడిగితే సరైన సమాదానం లేదని అధికారులు స్పందించి సంబందిత పోస్ట్‌మాన్‌పై చర్యలు తీసుకొని పించన్ డబ్బులు ఇప్పించాలని వారు కోరుతున్నారు.

## జెఇఇ ఎంట్రెన్స్‌లో సీటు సాధించిన శాలిని



**నల్లబెల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన గాదెగోని రమేష్ లక్ష్మి దంపతుల కూతురు శాలిని ఇటీవల జరిగిన జెఇఇ ప్రవేశ పరీక్షల్లో సెంట్రల్ యూనివర్సిటిలో సీటు సాధించింది. పేద రైతు కుటుంబంలో జన్మించిన శాలిని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదవడంతో పాటు ఐదో తరగతి నుండి పదో తరగతి వరకు ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ రాయపర్తిలో పూర్తి చేసింది. ఇంటర్మీడియట్ సోషల్ వెల్ఫేర్ కమ్మదనం సీవోఈ రంగారెడ్డి జిల్లా కాలేజిలో పూర్తి చేసి జెఇఇ గిఫ్ట్ బిలాస్పూర్ సెంట్రల్ యూనివర్సిటిలో సీటు సాధించడంతో తల్లిదండ్రులు కూతురికి మిఠాయి తినిపించి సంబరాలు జరుపుకున్నారు. తన కూతురు చిన్ననాటి నుండి చదువుల్లో రాణిస్తూ కష్టపడి చదివేదని దాంతో ఈ సీటు సాధించిందని తల్లిదండ్రులు పేర్కొన్నారు. శాలిని మరిన్ని ఉన్నత చదువులు చదివి కన్నవారికి ఉన్న ఊరికి మంచి పేరు తీసుకురావడంతో పాటు ఉన్న స్తాయిలో ఉండాలని గ్రామస్తులు, బందుమిత్రులు పేర్కొన్నారు.

## భారత్ జోడో యాత్రని డైవర్ట్ చేయడానికి బిజెపి, టిఆర్ఎస్‌ల డ్రామాలు

**పరకాల, అక్టోబర్ 30, ప్రభాతవార్త**



కాంగ్రెస్ భారత్ జోడో యాత్రను పక్కదారి పట్టించేందుకే టిఆర్ఎస్, బిజెపిలు తగువులాడుకుంటున్నాయని ఇనుగాల యువసేన పట్టణ అధ్యక్షుడు బొచ్చు రాకేష్ అన్నారు. ఆదివారం ఆయన ఈ మేరకు ఓ పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, భారత్‌జోడో యాత్ర తెలంగాణలో అడుగుపెట్టిన సందర్భాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ రెండు పార్టీలు ఓర్వలేక, తట్టుకోలేక, ఏమిచేయాలో అర్థంకాక ఇలాంటి పిచ్చి పిచ్చి డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు వారి సొంత మీడియాని ఉపయోగించి, నలుగురు ఎమ్మెల్యేలపై న్యూస్‌చూపిస్తూ, ప్రజల మైండ్ డైవర్ట్ చేయడానికి నాటకాలడుతున్నాయన్నారు. ఇలాంటి పిచ్చి డ్రామాలు ఎన్ని వేసినా, ఎన్ని రకాలుగా అడ్డుపడినా, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ఇలాంటి చేతకాని ప్రభుత్వాలను గద్దెదించే వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే, రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కృషిచేస్తారని అన్నారు.

# భూమి సేకరించ్చొదని మహిళ ఆత్మహత్యాయత్నం



**కరకగూడెం,ప్రభాతవార్తః**
ఏళ్ల నుంచి సాగు చేసుకుంటన్న పట్టాభూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని తీవ్ర మనస్తాపానికి గురైన మహిళ పురుగుల మందు తాగేందుకు ప్రయత్నించింది. ఈ ఘటన కరకగూడెం మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం...కరకగూడెం మండలానికి చెందిన పఠాన్ మునీర్‌ఖం పొలం సర్వే నెం 201.అ.201.ఆలో రెండెకరాల సాగుభూమి ఉంది. ఆయన పెద్ద కూతురు రజియా సుల్తానకు, షఫియ కు పసుపుకుంకమల కింద 60 గుటలు ఇచ్చారు మిగతా పొలం మునీర్‌ఖం పేరుమాద ఉంది. మొత్తం పొలంను తడ్రి గౌస్, రజియా కలిసి ఆపొలంలో వ్యవసాయం చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం కరకగూడెం మండలంలోని తాటిగూడెం గ్రామ పంచాయితీ క్రీడా ప్రాంగనానికి సేకరిస్తున్నట్లు రైతుకు ఏలాంటి నోటీసులు ఇవ్వకుండా ఆదివారం మధ్యహ్నం అధికారలు ట్రాక్టతో వచ్చి పంటను ద్వంసంచేశారని భాదితులు అంటున్నారు. ఇదిలా ఉండగా బాధితులు అక్కడ చేరుకొని తనపొలంలోని పంటను ఎందుకు పాడు చేస్తున్నారని అక్కడున్న అధికారులను అడిగితే మాకు రెవిన్యూ అధికారులు తాటిగూడెం గ్రామపంచాయతీ క్రీడా ప్రాంగణం కోసం ఆ స్థలాన్ని కేటాయించారు, క్రీడా ప్రాంగణం కోసం ఇక్కడ భూమిని సదును చేస్తున్నాట్లు తెలిపారు. ఆదివారం కావటంతో రెవిన్యూ అధికారులు అందుబాటులో లేరు.

**అధికారులు కావాలనే పంటను నాశనం చేశారు**

కరకగూడెం గ్రామానికి చెందిన మహిళ రజియా అనే మహిళ తనుకు చెందిన పట్టాభూమిని స్థానిక ఆరై కావాలనే అది ప్రభుత్వ భూమిగా చిత్రికరించి అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి తనపొలంలోని పంటను ఉద్దేష పూర్వకంగానే నాశనం చేశారని ఆరోపిస్తున్నారు. నేను ఒంటరి మహిళను ఒక బాబు ఉన్నాడు నాజీవనాధారం కోసం మానాన్న నాకు భూమిని ఇచ్చారు. నేను దాన్ని సాగు చేసుకుంటు జీవనం సాగిస్తున్నాను నాకు అదేఅధారం ఆదిలేకుంటే నేను ఎలా బ్రతకాలి ఉన్నతా అధికారులు నాకు న్యాయం చేచాలని వేడుకుంటుంది.

# గరిట పట్టి.. ఆకలి తీరుస్తున్న ఉపాధ్యాయినీలు





**దమ్మపేట రూరల్ ,ఆక్టోబర్ 30 ప్రభాతవార్త :**
ఆశ్రమ పాఠశాలల్లో, వసతి గృహాల్లో విద్యార్థుల ఆకలికేకలు తీర్చేందుకు పాఠాలు భోదించే పంతులమ్మలే వంటలు చేస్తూ వంటాలక్కలయ్యారు. ఆదివారం మండలంలోని పెద్దగొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో ఇంచార్జి వార్డెన్ నాగమణి తన తోటి ఉపాధ్యాయినిలతో కలిసి ఆదివారం విద్యార్థులకు అందించాల్సి న మెనూను అందించారు. ఈ విషయం సోషల్‌మీడియాలలో వైరల్ కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులకు విషయం చేరింది. ఇదే విషయమై మరికొన్ని చోట్ల విద్యార్థుల చేతనే నేరుగా వంటలు చేయిస్తుండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్న పరిస్తితులు నెలకొన్నాయి. అపురూపంగా పెంచుకున్న తమ పిల్లలను వేడివేడి పొయ్యిల దగ్గర వంటలు చేయిస్తున్నట్లు ఫోటోలు చూసిన తల్లిదండ్రులకు కంటిమీద కునుకు కరువైంది. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయాందోళన చెందుతున్నారు. ఇదిలా ఉంటే న్యాయమైన తమ డిమాండ్లను నెరవేర్చాలని ఆశ్రమ వర్కర్లు చేస్తున్న సమ్మె రెండో రోజుకూడా విజయవంతం అయ్యింది. వర్కర్లు ఎక్కడా కూడా సమ్మె విరమించే ఆలోచన చేయకుండా భీష్మించుకున్నారు. దీని వలన పాఠశాల ఉపాధ్యాయులకు అధనపు భారం పెరిగింది. ఒక వైపు విద్యాపరమైన ఫలితాలలో మెరుగైన ఫలితాలు రావాలని అధికారుల నుండి ఒత్తిడి. మరొక వైపు ఆశ్రమాలలో ఉన్న విద్యార్థులను పస్తులు ఉంచకుండా తమ ఆకలి మంటలను తీర్చాల్సి ఉండటంతో స్థానికంగా ఉన్న ఉపాధ్యాయులు, ప్రధాన ఉపాధ్యాయులకు పెనుభారంగా మారింది. ఏది ఏమైనప్పటికి డైలీ వేజ్ వర్కర్ల సమ్మెపై ఉన్నతాధికారులు త్వరగా చర్చించి చర్యలు తీసుకుంటే ఎటువంటి హానీ జరగదని విద్యార్థుల తల్లిదండ్రులు భావిస్తున్నారు.

**విద్యార్థులతో ఆశ్రమాలలో వంటలు...**

విద్యార్థులతో ఆశ్రమ పాఠశాలల్లో, వసతి గృహాల్లో వంటలు చేయించి విద్యార్థులను పస్తులు లేకుండా ఉపాధ్యాయులు చొరవతీసుకున్నారు. విద్యార్థులతో కనీసం తరగతి గదులు శుభ్ర పరుచుకునే సమయంలోనే అనేక ఆంక్షలు పెట్టిన ప్రభుత్వాలు , నేడు ఏకంగా విద్యార్థులతో వంటలు చేయిస్తూ ,వారి ఫోటోలు సోషల్ మీడియాలలో వైరల్ అవుతుంటే అధికారులు ఏమి చేస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మరొక ప్రక్కన విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఫోన్‌లు చేసి , తమతో వంట పనులు చేయిస్తున్నారంటూ సమాచారం పంపిసున్న ఘటనలు మండలంలో ఉన్నాయి. రెండు వారాలలో పదవతరగతి విద్యార్థులకు యస్ ఏ 1, పరిక్షలు రాబోతున్నాయని విద్యార్థులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమయంలో సరైన ఆహారం లేక ఇలా రోజూ వంటలు చేసుకుంటూ ఆశ్రమాలలో ఉండాలంటే సమస్యలు తలెత్తే అవకాశం ఉందంటూ కొందరు విద్యార్థులు ఆవేధన చెందుతున్నారు. అసలే ఆశ్రమాలు, గురుకులాలు విద్యావ్యవస్థ అంతంతగానే ఉంటుందని , ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట వార్తలు వస్తూనే ఉన్నాయి. మళ్ళీ వర్కర్ల సమస్యలతో మరొక్కసారి గందరగోళ పరిస్థితులు తలెత్తక ముందే ప్రభుత్వాలు చొరవచూపి సమస్యలను పరిష్కరించే దిశగా ఆలోచన చేస్తే భావితరాల విద్యార్థులకు ఎటువంటి సమస్యలు తలెత్తవని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. నిరసన సమ్మె చేసిన వారిలో పెద్దగొల్లగూడెం, అంకంపాలెం, పార్కలగండి, దమ్మపేట, చీపురుగూడెం, కావడి గుండ్ల, అశ్వారావుపేట, అనంతారం, సున్నంబట్టి, పెద్దవాగు ప్రాజెక్టు ఆశ్రమ పాఠశాలల వర్కర్లు, హాస్టళ్ళ వర్కర్లు పాల్గొన్నారు.



## కలెక్టరేట్‌లో నేడు ప్రజావాణి

**కొత్తగూడెం, అక్టోబర్ 30 - ప్రభాతవార్త:**
ఈ నెల 31వ తేదీ సోమవారం నాడు ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని డీఆర్‌డీవో మధుసూదన్‌రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అంశాన్ని లిఖిత పూర్వకంగా అందజేయాలని ఆయన సూచించారు.

## రాజేశ్వరపురంలో జాతీయ స్థాయి ఎడ్ల పందాల పోటీ

**నేలకొండపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్తః**
కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని రాజేశ్వరపురం గ్రామం నందు జాతీయ స్థాయిలో ఒంగోలు జాతి ఎడ్ల పందాల పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు చెప్పారు. ఈ పోటీలను పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి ప్రారంభిస్తారని వారు చెప్పారు. నవంబర్ 4వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ఎడ్ల బండలాగుడు ప్రదర్శనలు ఉంటాయని వారు చెప్పారు. 4వ తేదీన పాలపళ్ళ విభాగం, 5,6వ తేదీలలో పళ్ళ విభాగం, 7వ తేదీన న్యూకెటగిరీ విభాగంలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందచేయనున్నట్లు వారు చెప్పారు.

## మూడోరోజు హోరాహోరీగా సాగిన వాలీబాల్ పోటీలు

**కొత్తగూడెం స్పోర్ట్స్, అక్టోబర్ 30 - ప్రభాతవార్త:**
పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో గత మూడు రోజులుగా తెలంగాణ స్టేట్ వాలీబాల్ అసోసియేషన్ ఏడవ జూనియర్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు హోరాహోరీగా జరుగుతున్నాయి. బాలుర విభాగంలో హైదరాబాద్ జట్టుపై ఖమ్మం జట్టు, మెదక్‌పై కరీంనగర్ జట్టు, ఆదిలాబాద్ జట్టుపై మహబూబ్‌నగర్ జట్టు, నల్గొండ జట్టుపై వరంగల్ జట్టు విజయం సాధించింది. బాలికల విభాగంలో మెదక్‌పై రంగారెడ్డి జట్టు, హైదరాబాద్ జట్టుపై నల్గొండ జట్టు, ఆదిలాబాద్ జట్టుపై ఖమ్మం జట్టు, కరీంనగర్ జట్టుపై మహబూబ్‌నగర్ జట్టు గెలుపొందింది. ఈ కార్యక్రమంలో వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గజ్జల రమేష్‌బాబు, హనుమంత్‌రెడ్డి, గోవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్థానికులను పరామర్శించిన ఎస్సై నరేష్

**పాల్వంచ క్రైం, అక్టోబర్ 30 - ప్రభాతవార్త:**



పట్టణంలోని జయమ్మకాలనీ నుంచి ఇందిరాకాలనీ వరకు ఆదివారం రాత్రి ఎస్సై నరేష్ పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్డు పక్కన వాకింగ్ చేస్తున్న వారితో మాట్లాడారు. అదే విధంగా స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా మాకు వెంటనే తెలియజేయాలని, రాత్రి 10.30 గంటల వరకు అనవసరంగా బయటికి రావొద్దని, పోలీసులకు సహకరించాలని సూచించారు.

## పేదలకు అన్నం ప్యాకెట్లు పంపిణీ

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 30 - ప్రభాతవార్త:**



అభాగ్యులకు, అన్నార్థులకు ఒక్కపూట అయిన భోజనం అందించడంలోనే నిజమైన మానవసేవ దాగి ఉందని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బందెల నరసయ్య అన్నారు. ఆదివారం రాత్రి కొత్తగూడెం రైల్వే స్టేషన్‌లో పేదలకు, యాచకులకుభోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. చుంచుపల్లి వైస్ ఎంపీపీ వట్టికొండ మల్లికార్జున్ సతీమణి రజనికుమారి నెలమాసికం సందర్భంగా పేదలకు భోజన ప్యాకెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో తోట సంతోష్, హుమాయిన్, బాబి, చిట్టి సంపత్, వసీంలు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# కార్మికుల గోడు తెలుపుటకే బైక్ ర్యాలీ

**అసలైన కార్మికులకు అన్యాయం జరుగుతోంది**

**హక్కుల సాదనతోనే కార్మికులకు సంక్షేమ పథకాలు**

**శాంతియుత బైక్ ర్యాలీకి అధికారులు సహకరించాలి**

**రాష్ట్ర ప్రచారకార్యదర్శి వేములకొండ సంపత్**

మామునూర్ అక్టోబర్30 ప్రభాతవార్త

ఎన్నో సంవత్సరాల నుండి కార్మికులు అనుభవిస్తున్న సమస్యలు కార్మికుల గోడు పరిష్కారానికే బిఎన్ఆర్‌కెఎస్ ఆద్వర్యంలో నేడు బైక్ ర్యాలీ చేపట్టి వరంగల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్ అన్నారు. కార్మిక నాయకుడు బిఎన్ఆర్‌కెఎస్ వ్యవస్థాపకుడు కామల్ల అయిలన్న మందుండి నడిపి ఎన్నో సమస్యలకోసం పోరాటం చేసి సాదించామని ఇంకా కార్మికులకు అందాల్సిన సంక్షమ పథకాలు జాప్యం జరుగుతుందని కార్మిక శాఖలోని సొమ్ము వ్యర్థం అవుతుందని కార్మికుల హక్కు హరించే ప్రక్రియ సామాజి మాధ్య మాల ద్వారా జరుగుతుందని అన్నారు. మరణ ఇన్సూరెన్స్ పెంపు ఇంకా పెన్షన్ ఇంకా ఎన్నో సమస్యల పరిష్కారానికి వరంగల్ జిల్లా నుండి ప్రతి ఒక్క కార్మికుడు బైక్ ర్యాలీకి కదిలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. హక్కుల సాధనతోనే సంక్షేమ పథకాలు పొందవచ్చని జిల్లాలో తప్పుడు సంకేతాలతో పెరిగిన కార్మికుల సంఖ్యతో అసలైన కార్మికులకు అన్యా యం జరుగుతుందని ఈ ర్యాలీతో తాడో పేడో తేల్చుకోవాలని అన్నారు. కార్మికులు ముక్తకంఠంతో కలిసి ముందుకు వెల్లాలని బలమైన సంఘంగా వరంగల్ జిల్లా కార్మికులందరూ నిరూపించుకోవాలని తెలిపారు. బిఎన్ఆర్‌కెఎస్ నాయకులు శాంతియుతంగా చేపడుతున్న బైక్ ర్యాలీకి ప్రభుత్వ అధికారులు ఇతర సంఘ నాయకులు కార్మికులు సహాకరించాలని వేములకొండ సంపత్. చిలువేరు రాజేందర్ విజ్ఞప్తి చేశారు.



## దివ్యాంగుని ఆత్మహత్యకు కారణమైన వారిపై కేసు నమోదు చేయాలి

**నవ తెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.డి.అజీమ్**

వరంగల్ అక్టోబర్30ప్రభాతవార్త:



రఘునాథపల్లి మండలం ఖిలాషాపురం గ్రామానికి చెందిన దివ్యాంగుడు యాదగిరి 49 మరణానికి కారరులైన వారిని కటినంగా శిక్షంచాలని నవతెలంగాణ వికలాంగుల ఫోరం రాష్రం వ్యవస్థాపక అథ్యక్షులు ఎం.డి.అజీమ్ డిమాండ్ చేశారు. దివ్యాంగుని మృతితో కుటుంబానికి ఆసరగా ఉన్న పెద్దదిక్కును కోల్పోవడం బాధాకరమని, కొడకండ్ల లోని హస్టలో వంటమనిషిగా ఉద్యోగం నిర్వహిస్తున్న యాదగిరికి తన శరీరం సహకరించక పోవడంతో నైట్ వాచ్ మన్ గా విధులు నిర్వహిస్తున్నాడని, అతని స్థానంలో వేరే వంట మనిషి పనిలోకి రాగా వీరిద్దరి మధ్య కొంత వాగ్వాదం జరిగిందని, అతను యాదగిరిని పరుష పదజాలంతో దూషించడం వల్ల తీవ్ర మనస్థాపంకు చెందిన యాదగిరి గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకోవడం దురదుష్ట కరమని మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోలని అన్నారు.

## త్వరలో నడికూడకు ఆర్టీసీ బస్ సర్వీసు

నడికూడ,ప్రభాతవార్త:




నడికూడ మండల కేంద్రానికి త్వరలో ఆర్టీసీ బస్ సర్వీసు రాబోతుందని సర్పంచ్ ఊర రవిందర్ రావు తెలిపారు.నడికూడ మండల కేంద్రంలో సర్పంచ్ ఆద్వర్యంలో ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమం నిర్వహించగా వరంగల్ డిప్యూటి ఆర్ఎమ్ ఎం కృపాకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల క్రితం నడికూడకు ఆర్టీసీ బస్ సర్వీసు ఉండేదని మండల కేంద్రంలో రోడ్డు సరిగా లేనందున రావడం లేదన్నారు.ఎమ్మెల్యే సహకారంతో మండల కేంద్రంలో డబుల్ రోడ్డు వేస్తున్నందున నడికూడ నుండి వరంగల్ కు బస్ సర్వీస్ పునరుద్దరణ చేయడం జరుగుతుందని అన్నారు.రెండు మూడు రోజుల్లో సర్వీసు ప్రారంభమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటి అద్యక్షుడు నారగాని శ్రీనివాస్,వీరమల్ల మల్లారెడ్డి,నాగవెల్లి శ్రీనివాస్, హన్మకొండ డిపో మేనేజరు టి పవన్‌కుమార్ అసిస్టెంట్ మేనేజరు ఉషా, కస్టమర్ రిలేషన్ కో ఆర్డినేటర్ రవిందర్,వెంగల్‌రావు పాల్గొన్నారు.

## శాంతిమార్గంలోనే జీవించాలి : యేసుదాసు

చుంచుపల్లి, అక్టోబర్ 30 - ప్రభాతవార్త:

శాంతిమార్గంలోనే ప్రతీ ఒక్కరూ నడుస్తూ జీవించాలని సౌతిండియా కార్డినల్ ఆర్చ్ బిషప్ యేసుదాసు అన్నారు. ఆదివారం మండలంలోని రుద్రంపూర్‌లో ఉన్న షారోను ప్రార్ధనామందిరం వార్షికోత్సవంలో పాల్గొన్న ఆయనకు చర్చి పాస్టర్లు, కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాన్ సందీప్, వీణావాణి, శామ్యూల్, దేవదానం, ప్రభురావు, లాజరస్‌లు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

**-రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రసాద్**

చర్ల ప్రభాతవార్త:



రాష్ట్ర జనాభాలో 24 శాతం జనాభా గల మున్నూరు కాపులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ మున్నూరు కాపు సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ వల్లాల ప్రసాదరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆదివారం చర్ల శ్రీనివాస కళ్యాణం మండపంలో విస్సా నాగభూషణం అధ్యక్షతన నిర్వహించిన మున్నూరుకాపు సంఘం సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో అధిక సంఖ్యాబలం గల మున్నూరుకాపులకు రాజకీయంగా చట్ట సభలల్లో తగిన ప్రాదాన్యత కలగడం లేదన్నారు. కులస్తులంతా కలసికట్టుగా ఉంటే రాష్ట్రంలో నిర్ణయాదికారం మనకే దక్కుతుందని, ఇకపై మున్నూరుకాపులు ఐక్యమత్యంతో కలసి ముందుకు సాగాలన్నారు. మున్నూరుకాపుల సమస్యల పరిష్కారం కొరకు వచ్చే జనవరిలో ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. చర్ల మండలంలో మున్నూరుకాపులకు బిసి సర్టిఫికెట్లు ఇవ్వకుండా రెవిన్యూ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని అధికారులు ఇక్కడి వారికి సర్టిఫికెట్‌లు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. ఈ విషయం రాజ్యసభ సభ్యులు వద్దికరాజు రవిచంద్ర, కొత్తగూడెం ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావుల ద్వారా కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌ను కలసి సమస్య పరిష్కారం అయ్యేలా ఆర్థిక సహాయం అందజేసిన జవ్వాది కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. జవ్వాది కుటుంబ సభ్యుడు రవికుమార్‌ను ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యువి ప్రకాశరావు, కొత్తగూడెం నియోజకవర్గం ఇన్చార్జి బాలిశెట్టి సుందర్ రాజు, భద్రాద్రి నియోజకవర్గం ఇన్చారినరు దనపనేని వెంకటేశ్వర్లు, గుండేపూడి భాస్కర్‌రావు, ఎర్రింకి రామారావు, ఆవుల శ్రీనివాసరావు, ఇర్రంకి ఉదయప్రభాకర్, పటేల్ వెంకటేశ్వరరావు , బిట్రగుంట క్రాంతికుమార్, పుప్పాల ముత్తయ్య, ఎడ్ల సత్యనారాయణ, గుడపాటి సతీష్, కొండముక్కుల మురళీధర్ నాయుడు, గుడపాటి రమేష్, పంజారాజు, రాట్నాల శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు. చర్ల మండలం మున్నూరుకాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక మండల గౌరవ సలహాదారులుగా బండారి రామకృష్ణ, గౌరవ సలహాదారులు అడ్డగర్ల తాతాజీ, ఎర్రింకి ప్రభాకర్ రావు, గుడపాటి రమణయ్య, మేడిచర్ల వీరకుమార్, మండల అధ్యక్షులుగా విస్సా నాగభూషణం, ఉపాధ్యక్షులుగా బిట్రగుంట క్రాంతికుమార్, బత్తుల వీరన్న, ప్రధాన కార్యదర్శి పటేల్ వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి గుడపాటి రమేష్, కోశాధికారి ఎడ్ల సత్తిబాబు, ప్రచార కార్యదర్శి పంజారాజు, కార్యనిర్వాహణ కార్యదర్శులు పుప్పాల ముత్తయ్య, ఆవుల శ్రీనివాసరావు, కార్యనిర్వాహక సభ్యులు గురిజాల చంద్రశేఖర్, నేదురి సత్తిబాబు, ఎడ్ల తాతాజీ, తాళ్లపూడి శ్రీనివాసరావు, పరిటాల వెంకటరమణ, కర్నాటి నాగేశ్వరరావు, తోట రమేష్, ఆకుల నాగేశ్వరరావు, లంక రమేష్, మండల కోఆర్డినేటరు గుండెపుటి భాస్కరరావు, లంక వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా నాగుర్ల

**భాదిత పేద కుటుంబానికి ఆర్థిక సాయం**

నడికూడ,ప్రభాతవార్త:



పేదలకు అండగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న ఉంటారని నడికూడ నాగుర్ల యువసేనా నాయకులు అన్నారు.నడికూడ మండల కేంద్రంలో ఇటీవల బండ్ల తిరుపతమ్మ ఇల్లు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై ఇల్లు పాక్షికంగా కాలిపోగా ఇంట్లో ఉన్న నగదు,సామాను నష్టపోయారనే సమాచారం తెలియడంతో స్పందించిన నాగుర్ల వెంకన్న వారికి ఆర్థిక సాయం చేశారు.కూలీ పని చేసి దాచుకున్న డబ్బులు,సామాను నష్టపోవడంతో ఆమె జీవనానికి ఇబ్బంది పడుతుంది.అందుబాటులో లేకపోవడంతో నాగుర్ల వెంకన్న ఆదేశాల మేరకు నడికూడ నాగుర్ల యువసేన నాయకులు ఆర్థిక సాయాన్ని బాదిత కుటుంబ సభ్యులకు అందించారు.రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం నష్టపోయిందని తెలియగానే వెంటనే స్పందించి ఆర్థిక సాయం చేసిన నాగుర్ల వె ంకన్నకు తిరుపతమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. నడికూడ నాగుర్ల యువసేనా నాయకులు వరికెల కిషన్‌రావు, లోకటి నగేష్, నడికూడ ముదిరాజ్ సంఘం చైర్మన్ తాళ్ళ శ్యామ్‌రాజు, గోనెల మహేష్,తాళ్ళ అనిల్, రాకేష్,వైనాల సారయ్య,తాళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

